విశాలాంధ్ర
ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

## జల జీవన మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జల జీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా కల్పిస్తున్న తాగు నీటి సరఫరా సదుపాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి కోరారు. స్థానిక కోనేరు తాగు నీరు చెరువు వద్ద ఏర్పాటు చేసిన జలజీవన్ మిషన్ పథకానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో తాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. తాడికొండ నియోజకవర్గానికి రు.16కోట్ల 38లక్షల రూపాయలు మంజూరయ్యాయని, ఫిరంగిపురం మండలంలో 11గ్రామాలకు రు.4కోట్ల 30లక్షలు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఈ వ్యయంతో మండలంలో 4వేల 950కు పైగా కుళాయి పంపులు వేశామని 2024 సంవత్సరానికి కుళాయి పంపులు పనులు పూర్తవుతాయన్నారు. అనంతరం కోనేరు చెరువును పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్ గఫార్, మార్పుల శివరామిరెడ్డి, చంద్రం, చిన్నప్పరెడ్డి, జేమ్స్, యల్లారెడ్డి, స్వర్ణ చిన్నప్ప, సర్పంచ్‌లు మేడా బాబు, మెల్కియా, ఎంపీటీసీ లక్ష్మయ్య, అధికారులు ఇఇ త్రినాధ్‌బాబు, డీఈ రామకృష్ణారావు, ఏఈ వెంకటేశ్వరావు ఇవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వినికిడి సమస్యలపై చైతన్యం అవసరం

విశాలాంధ్ర-గుంటూరు : రెండు నుంచి మూడేళ్లలోపు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను తల్లిదండ్రులు గమనించకపోతే వారి నూరేళ్ల జీవితం అవస్థలపాలు చేసిన వారవుతారని స్పీచ్ తెరపిస్ట్, మై వాయిస్ మల్టీ రిహాబిలిటేషన్ నిర్వాహకులు రెబ్బ మోహన్ కుమార్ అన్నారు. స్థానిక కొత్తపేట భగత్ సింగ్ బొమ్మ వద్ద గల సాయి స్వర్ణ కాంప్లెక్స్‌లో వారం రోజులు పాటు నిర్వహించే ఉచిత స్పీచ్ థెరపి వినికిడి పరీక్షల కేంద్రాన్ని బాలల దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన తల్లిదండ్రుల అవగాహన సమావేశంలో మోహన్ కుమార్ మాట్లాడుతూ మాటలు ఆలస్యంగా రావడం, వినికిడి సమస్య, ఆటిజం ఏడీహెచ్‌డీ ప్రవర్తన లోపం చదువులో లోపం గల పిల్లల ప్రవర్తనను తల్లి దండ్రులు గమనించి వెంటనే నిపుణులను సంప్రదించాలని కోరారు. ఈ ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సైకాలజిస్ట్ కె.రమణ, ఆడియాలజిస్ట్ వాసు, స్పీచ్ తెరపిస్ట్ యమున, స్పెషల్ ఎడ్యుకేటర్ హైమావతి మొదటి రోజు 200 మందికి పరీక్షల నిర్వహించి సలహాలు అందజేశారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తారని నిర్వాహకురాలు పగడాల సుభాషిని తెలిపారు. డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు, బహుమతుల ప్రధానం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వారోత్సవాలకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్, గేరా గణేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక గ్రంథాలయంలో ఈనెల14 నుంచి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి బి.అరుణ తెలిపారు. ప్రారంభ వేడుకలకు ముఖ్యఅతిథిగా సర్పంచ్ వసుపర్తి రమాదేవి హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. మొదటి రోజు బాలల దినోత్సవం వేడుకలు జరుగుతాయన్నారు.

## ఈతకు వెళ్లి యువకుడు గల్లంతు

విశాలాంధ్ర-మంగళగిరి : నవులూరు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్(18) దివారం ఆత్మకూరులో ఈతకు వెళ్లి గల్లంతయ్యాడు. ఈ ఘటన మంగళగిరిలో విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం హుస్సేన్ తాపీ మేస్త్రిగా పనిచేస్తుంటాడు. ఆదివారం ఏదైనా పని ఉంటుందేమో అనే ఉద్దేశంతో మంగళగిరి వచ్చాడు. అయితే పని దొరక్కపోవటంతో మరో ఇద్దరిని వెంట తీసుకొని ఆత్మకూరు వెళ్లాడు. ఈ సందర్భంలో అక్కడ ఉన్న గుంటూరు ఛానల్ కాలువలో ఈత వేయాలనే ఉద్దేశంతో మిగిలిన వారిని తీసుకొని కాలువలోకి దిగాడు. ఈత వేస్తూ లోనికి వెళ్లాడు. నీటి ప్రవాహం ఎక్కువ ఉండటంతో హుస్సేన్ గల్లంతైనట్లు ఎస్సై విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మిగిలిన వారు సురక్షితంగా బయటపడ్డారు. సోమవారం మృతదేహాన్ని వెలికి తీయిస్తామని రూరల్ ఎస్సై విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## నేటి జిల్లా మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వరరావు అన్నారు. మార్కెట్ యార్డులో సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే సభలో ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు తదితరులు పాల్గొంటారన్నారు.

CRANE INFRASTRUCTURE LIMITED
CIN NO : L45209AP2008PLC059135 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE 2ND QUARTER & HALF YEAR ENDED ON 30-09-202 (Rs.In Lakhs)

| Sl. No. | Particulars | Quarter Ended | | | Half Year Ended | | Year Ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-09-2022 (Unaudited) | 30-06-2022 (Unaudited) | 30-09-2021 (Unaudited) | 30-09-2022 (Unaudited) | 30-09-2021 (Unaudited) | 31-03-2022 (Audited) |
| 1 | Total Income from Operations | 26.94 | 26.11 | 15.46 | 53.04 | 30.95 | 79.71 |
| 2 | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 14.36 | 12.86 | 10.02 | 27.23 | 17.33 | 49.28 |
| 3 | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items) | 14.36 | 12.86 | 10.02 | 27.23 | 17.33 | 49.28 |
| 4 | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items) | 11.86 | 10.70 | 7.65 | 22.57 | 13.31 | 40.23 |
| 5 | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 11.86 | 10.70 | 7.65 | 22.57 | 13.31 | 40.23 |
| 6 | Equity Share Capital | 724.420 | 724.420 | 724.420 | 724.420 | 724.420 | 724.420 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year | 421.09 | 409.22 | 358.29 | 421.09 | 371.60 | 398.52 |
| 8 | Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: | 0.16 | 0.15 | 0.11 | 0.31 | 0.18 | 0.56 |
| | Diluted: | 0.16 | 0.15 | 0.11 | 0.31 | 0.18 | 0.56 |

Note : 1 The results for the quarter ended September 30, 2022 were recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 12-Nov-2022. The above results for the quarter and 6 months ended September, 2022 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. However, the Company's Management has excercised necessary due deligence to ensure that the financial results provide a true and fair view of its affairs.
2 The format for un-audited quarterly results as prescribed in SEBI's Circular CIR/CFD/CMD/15/2015 dated: November 30, 2015 has been modified to comply with requirements of SEBI's circular dated July 5, 2016 IND AS and schedule III, (Divison II) to the Companies Act, 2013 applicable to companies that are required to comply with IND AS.
3 Previous period figures are re-arranged/ re-grouped wherever necessary
4) The detailed above said financial results is also available on the website: www.cranegroup.in

Place: GUNTUR
Date : 12-11-2022

By order of the Board
Sd/- K.PRAVEEN
(Executive Director)

## అభ్యుదయ, భావయువ కవి వశిష్ట సోమేపల్లి

విశాలాంధ్ర-గుంటూరు : ముప్పయి వసంతాల నవ యువకుడు తన రచనల ద్వారా తెలుగు సాహిత్య లోకాన్ని కొత్త పుంతలు తొక్కిస్తూ వర్తమాన సాహితీ వేత్తలకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాడని ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత సోమేపల్లి వెంకటసుబ్బయ్య కుమారుడు శ్రీ వశిష్ట సోమేపల్లి వ్రాసిన 'ఆకురాలిన చప్పుడు' పుస్తక ఆవిష్కరణ సభ స్థానిక లక్ష్మీపురం కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. పుస్తకాన్ని ఆవిష్కరించి శ్రీ వశిష్ట అమ్మమ్మ సౌభాగ్యమ్మకు అంద జేసిన అనంతరం ముఖ్య వక్తగా పాల్గొన్న డాక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ ప్రకృతి, రైతుల ఆక్రందన, అబలలపై అత్యాచారాలు, విధ్వంసం, వలస కూలీలు వంటి కవితలు ద్వారా తన మొదటి ప్రచురణ ద్వారా తనలోని సామాజిక దృక్కోణాన్ని ఆవిష్కరించాడని చెప్పారు. తెలుగు సాహిత్య చరిత్రలో తన సంతకాన్ని సుస్థాపితం చేసుకోవాలని, కేంద్ర సాహిత్య యువ పురస్కారం కూడా అందుకోవాలని ఆశీర్వదించారు. సభకు అధ్యక్షత వహించిన అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒక కంటిలో అగ్ని మరొక కంటిలో అశ్రువులు కవికి ఉండాల్సిన లక్షణాలన్నారు. సాహిత్య శిల్పి వెంకట సుబ్బయ్య వారసునిగా శ్రీ వశిష్ట ఉన్నత సాహిత్య పీఠం అధిరోహించాలని ఆకాంక్షించారు. సాహితి వేత్తలు చలపాక ప్రకాష్, అనిల్ డ్యాని, మందరపు హైమావతిలు పుస్తకాన్ని విశ్లేషించారు. సభకు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్ఎం సుభాని స్వాగతం పలుకగా సాహితివేత్తలు రావెల సాంబశివరావు, డాక్టర్ విజయ్ కోగంటి, డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి, నానా తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా వీవీఐటీ బాలోత్సవ్-2022

విశాలాంధ్ర-గుంటూరు : ప్రపంచ తెలుగు బాలల పండుగ 'వీవీఐటీ బాలోత్సవ్-2022' వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో చిన్నారుల కేరింతలతో రెండవ రోజు కోలాహలంగా సాగాయి. పెద్ద మొత్తంలో సందర్శకులు హాజరు కావడంతో బాలోత్సవ్ ప్రాంగణం సందడిగా మారింది. 280 పాఠశాలల నుంచి 4000 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం తదితర అంశాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 350 జానపద నృత్యాలు వేదికల వద్ద సందడి సాగాయి. బాలబాలికలచే ప్రదర్శించిన 54 నాటికలు చిన్నారులకు సమాజం పట్ల ఉన్న దృక్పధాన్ని సామాజిక అవగాహనను వెలికితీసే విధంగా సాగాయి. సమాజానికి హితవు పలికే విధంగా విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలోని సృజనాత్మక తను వెలికితీసాయి. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అనుభవాల మార్పిడి కొత్తదనం నేర్పించటానికి ఉపయోగపడేలా న్యాయనిర్ణేతలు ప్రత్యేక బోధనలు చేసారు. వాద్య సంగీతంలోని రాగ ప్రధానం, తాళ ప్రధానం, ఆహుతులను ఆకట్టుకున్నాయి. రెండవ రోజు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆర్థిక కారణాల వలన మానవ సంబంధాలు ఏవిధంగా దెబ్బతింటున్నాయో తెలియచేస్తూ పిన్నమనేని మృత్యుంజయరావు రచించిన 'ఆస్తికలు' నాటిక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

## కాంతారావుకు ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ సీనియర్ నాయకులు, న్యాయవాది కామ్రేడ్ సీహెచ్‌ఎల్ కాంతారావు అకాల మరణానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఒక ప్రకటనలో సంతాప, సానుభూతులను వారి కుటుంబసభ్యులకు తెలియజేశారు. నరసరావుపేటలోని రామిరెడ్డిపేటలోని వారి స్వగృహం నుంచి ఈ నెల 14వ తేదిన ఉదయం 10 గంటలకు అంతిమయాత్ర ప్రారంభమవుతుందని, గుంటూరు రోడ్డులోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాద్ తెలియజేశారు.

## కాంతారావుకు విప్లవ జోహార్లు

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది సీహెచ్‌ఎల్ కాంతారావు మృతికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం(సీపీఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు పుతుంబాక భారతి ఒక ప్రకటనలో తెలిపారు. తుదిశ్వాస వరకు వామపక్ష భావవాదిగా ఉన్న కాంతారావుకు నరసరావుపేటలో ప్రముఖ న్యాయవాదిగా మంచి గుర్తింపు ఉందని అన్నారు. ఆయన మరణవార్త విని చింతిస్తున్నానన్నారు. వారి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## కొనసాగిన టిడ్కో గృహాల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలో దాదాపు 1700 ఉన్న మంగళగిరి టిడ్కో గృహాల్లో పరిశీలన కార్యక్రమం ఆదివారం జనసేన పార్టీ చేపట్టింది. పేద ప్రజలకు అండగా నిలుద్దామని వెళ్లిన జనసేన పార్టీ నాయకులను టిడ్కో గృహాలలో ఉండే వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అయినా వారిని దాటుకుని టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాన్ని సందర్శించిన జాయింట్ కమిషనర్

విశాలాంధ్ర-పెదకాకాని: మండల కేంద్రమైన పెదకాకాలోని శివాలయాన్ని ఆదివారం దేవాలయ శాఖ జాయింట్ కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దంపతులు సందర్శించారు. వీరికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఆజాద్ దంపతులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రజాధనం వృధా చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలను ఆదివారం జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం తమ అధినేత పవన్ కళ్యాణ్‌పై, జనసేన నాయకులపై అక్రమ కేసులు బనాయించడం వల్ల తాము భయపడి వెనక్కి తగ్గబోమన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను రంగులు మార్చి ప్రజాధనం వృధా చేసి తానే అభివృద్ధి చేసినట్లు ప్రచారం చేసుకోవడం దారుణం అన్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనలో విఫలమ య్యారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు జగనన్న కాలనీలో జగనన్న మోసం అనే పేరు పెట్టాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టిశెట్టి సూర్య, పొన్నూరు రూరల్ మండల అధ్యక్షుడు నాగిసెట్టి సుబ్బారావు, పొన్నూరు టౌన్ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ ట్రెండ్స్ నూతన స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు : అప్పారెల్, ఫుట్‌వేర్, యాక్ససరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ గుంటూరు గుజ్జనగుండ్ల ప్రాంతంలో తమ 5వ నూతన స్టోర్‌ని ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 17896 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉందని చెప్పారు. గుంటూరు ప్రాంత వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటు ధరలను కలిగి ఉందని, ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్, ఫ్యాషన్ యాక్సరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక, గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చన్నారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3499 షాపింగ్ చేస్తే రూ.199కి ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చన్నారు. రూ.2999 కొనుగోలుపై వినియోగదారులు రూ.3000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారని వెల్లడించారు.

## జగనన్న కాలనీ సందర్శించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 'జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు' కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు-పశ్చిమ, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గ లబ్దిదారులకు పేరేచర్లలో కేటాయించిన జగనన్న కాలనీలో ఉన్న ప్లాట్స్‌పై జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు ఆదివారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద భారీ జగనన్న కాలనీగా దీనిని ఏర్పాటు చేశారని, దీనిలో అధికార ప్రభుత్వం వందల కోట్లు దోపిడీ చేసిందనడానికి నిదర్శనంగా కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడపా మాణిక్యాలరావు, నారదాసు రామచంద్ర ప్రసాద్, కొర్రపాటి నాగేశ్వరరావు, చట్టాల త్రినాధ్, బంధానందం జ్యోతి, విజయ్, గుగ్గిళ్ల సురేష్, నాగబాబు, ప్రసన్న నాయక్, తన్నీరు గంగరాజు, కోడిగంటి రవి, మహంకాళి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామం మాజీ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి కోటేశ్వరరావు ఇంటి దగ్గర ఉన్న తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, బడుగు బలహీన, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, నటసార్వభౌమ, యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ విగ్రహంపై రాత్రి గుర్తుతెలియని దుండగులు బూట్లు పెట్టారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప్పలపాడు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహనికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు వలివేటి మురళి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలను పగలగొట్టడం, విగ్రహాలపై చెప్పుల దండలు వేయటం తదితర చర్యలు ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి పనులు చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ధర్నా చేశారు. దుండగులను వెంటనే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, బంద్‌లకు పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు.

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No: L74999AP1992PLC014392 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE 2ND QUARTER & HALF YEAR ENDED ON 30-09-2022 (Rs.In Lakhs)

| Sl. No. | Particulars | Quarter Ended | | | Half Year Ended | | Year Ended |
|---|---|---|---|---|---|---|---|
| | | 30-09-2022 (Unaudited) | 30-06-2022 (Unaudited) | 30-09-2021 (Unaudited) | 30-09-2022 (Unaudited) | 30-09-2021 (Unaudited) | 31-03-2022 (Audited) |
| 1 | Total Income from Operations | 2897.44 | 2953.01 | 2352.50 | 5850.45 | 4175.62 | 9636.92 |
| 2 | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 231.06 | 239.98 | 226.94 | 477.74 | 402.42 | 801.85 |
| 3 | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items) | 231.06 | 239.98 | 226.94 | 477.74 | 402.42 | 801.85 |
| 4 | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items) | 172.91 | 179.58 | 169.82 | 357.50 | 301.14 | 597.33 |
| 5 | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 172.91 | 179.58 | 169.82 | 357.50 | 301.14 | 597.33 |
| 6 | Equity Share Capital | 2042.38 | 2042.38 | 2042.38 | 2042.38 | 2042.38 | 2042.38 |
| 7 | Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year | 4113.18 | 3940.27 | 3464.50 | 4113.18 | 3464.50 | 3760.69 |
| 8 | Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: | 0.85 | 0.88 | 0.83 | 1.75 | 1.47 | 2.92 |
| | Diluted: | 0.85 | 0.88 | 0.83 | 1.75 | 1.47 | 2.92 |

Note : 1) The results for the quarter and six months ended September 30, 2022 were reviewed and recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 12-Nov-2022. The above results for the quarter and six months ended September 30, 2022 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015.
2) This statement has prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) prescribed under section 133 of the Companies Act, 2013 and other recognised accounting practices and policies to the extent applicable.
3) The Company is presently operating in only one business segment i.e. Dairy Products.
4) Previous period figures are re-arranged/ re-grouped wherever necessary, in line with the current period presentation.
5) The detailed above said financial results is also available on the website: www.cranegroup.in

Place: GUNTUR
Date : 12-11-2022

on behalf of the Board of Directors
Sd/- G.V.S.L. KANTHA RAO
(Managing Director)

## టీడీపీకి నాని సేవలు ఎనలేనివి : శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు: ఇప్పటివరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారంతా తమ స్వార్థం కోసం పార్టీలు మారినా కోవెలమూడి రవీంద్ర(నాని) మాత్రం పార్టీని అంటిపెట్టుకొని కార్యకర్తలకు కొండంత అండగా నిలవడం అభినందనీయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ కొనియాడారు. ఆదివారం స్థానిక ఓ గార్డెన్స్‌లో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కుటుంబ సభ్యుల కార్తీక వన సమారాధన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో పాటు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నానికి అందరం అండగా నిలవాలని ఆయన అన్నారు. నానిని ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టే విధంగా కార్యకర్తలు ఆయనతో కలిసి పని చేయాలని కోరారు. నేటి సమాజంలో కార్తీక వన సమారాధనలు కులాల వారీగా నిర్వహించుకుంటున్న ఈ సమయంలో టీడీపీ కుటుంబం పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కోవెలమూడి నాని మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగుపెట్టే విదంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కులాల మధ్య చిచ్చు పెట్టి పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఓడించి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, అడక శ్రీనివాసరావు, మద్దిరాల మ్యాని, ముత్తినేని రాజేష్, యాగంటి దుర్గారావు, దాసరి జ్యోతి, మల్లె విజయ, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వరప్రసాద్, ఎల్లావుల అశోక్ యాదవ్, పోతురాజు సమత, ముప్పవరపు భారతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ఆర్థికంగా స్థిరపడి ఉన్నత స్థానాలకు ఎదగాలని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఫిరంగిపురం మండలం అమీనాబాదు-వేములూరిపాడు గ్రామాల సమీపంలో మల్కాచెరువు వద్ద మైదాన ప్రాంగణంలో ఆదివారం ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. రాజకీ యంగా, ఉద్యోగ పరంగా ముందుకు సాగాలని సీఎం సంకల్పించారని రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సి.ఐ. దాసరి బాలయ్య, ముదిరాజ్ రాష్ట్ర స్థాయి నాయకులు అంబరుపేట శంకర్, ఆర్.కృష్ణయ్య, గూడూరు నాని, తనూజ, మల్లిఖర్జునరావు, రామకోటి, జగన్మో హన్, పిట్ల వెంకటరావు, భూపతి, బోళ్ళ వెంకట శివనాగరాజు, భీమనాధుని లక్ష్మణరావు, వెంక టయ్య, బండి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి వైసీపీ నేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత గొర్ల వేణుగోపాల్ రెడ్డి, పలువురు వైసీపీ కార్యకర్తలు ఆదివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ అందరూ కలిసి రండి దారితప్పిన రాష్ట్రాన్ని గాడిన పెడదామని అన్నారు. ప్రధాని ముందు జగన్ ప్రత్యేక హోదా, రైల్వే జోన్, విశాఖ ఉక్కు కడప స్టీల్ ప్లాంట్ గురించి ఒక్క మాట మాట్లాడలేదని అన్నారు. తాడేపల్లి గంజాయికి అడ్డగా మారిందని అన్నారు. పార్టీలో వేణుగోపాల్ రెడ్డికి గౌరవం దక్కుతుందని, ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. టీడీపీ మంగళగిరి సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజకవర్గ పరిశీలకులు ఎం.సత్యనారాయణ, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనంతా సంక్షోభమే..

విశాలాంధ్ర-గుంటూరు : మాది సంక్షేమ ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే వైసీపీ నేతలు గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు కట్టించిన టిడ్కో ఇళ్లను మూడన్నరేళ్లుగా లబ్ది దారులకు ఇవ్వకుండా నిరుపేదల్ని వేధిస్తోందని, వైసీపీ పాలనలో పేరులోనే సంక్షేమం ఉందని తీరులో అంతా సంక్షోభమేనని గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న మోసం పేరుతో జరుగుతున్న సోషల్ ఆడిట్ రెండో రోజు కార్యక్రమంలో భాగంగా అడవితక్కెళ్లపాడులోని టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ పూర్తైన ఇళ్లను మూడున్నరేళ్లుగా నిరుపయోగంగా ఉంచి వాటిని శిథిలావస్థకి తీసుకువచ్చారని, ఇప్పటికైనా లబ్దిదారులకు కేటాయించాలని లేనిపక్షంలో జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. వడ్రాణం మార్కండేయబాబు, యర్రంశెట్టి పద్మావతి, ఆళ్ళ హరి, యడ్ల నాగమల్లేశ్వరరావు, సూరిశెట్టి ఉదయ్, బండారు రవీంద్ర, త్రిపుర, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల వన సమారాధన

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ అడ్డరోడ్డు సమీపం లోని ఓ రైస్ మిల్లులో ఆది వారం ఆర్యవైశ్యుల వన సమారాధన జరిగింది. మండలం లోని పలు గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా వన సమారాధనలో పాల్గొన్నారు. తాళాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి వన సమారాధనకు హాజరయ్యారు. వన సమారాధన విశిష్టత ప్రాధాన్యత గురించి శివ స్వామి వివరించారు. ఆర్యవైశ్యులు సంకా బాలాజీ గుప్తా, వనమా వేణుగోపాలరావు, రామిశెట్టి ఎస్.ప్రసాద్, బుసెట్టి వెంకటేశ్వరరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు జాతి ఉన్నతికి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర-ఈపూరు: గ్రంథాలయాలు జాతి ఉన్నతికి పట్టుకొమ్మలని, గ్రంథాలయాలు అమ్మలా తెలుగు ప్రజలకు మేలు చేసి నీడనిచ్చాయని గ్రంథాలయ అధికారిని ఎస్ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలోని గ్రంథాలయంలో నేటి నుండి 55వ గ్రంథాలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించునున్నట్లు నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 14 నుంచి తెనాలిలో బాలల కోసం అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయని చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ, తెనాలి కార్యదర్శి బొల్లిముంత కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. 14న తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటలకు తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేతుల మీదుగా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధ్యక్షత వహిస్తారని, తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ ఖలీదా నసీమ్, బాల నటులు ప్రేమ్‌కమల్, భానుప్రకాశ్, సినీ దర్శకులు చిత్తరంజన్, సురేష్ హాజరౌతారని చెప్పారు. ప్రారంభ చిత్రాలుగా ఉదయం 11 గంటలకు చైనా వారి 'లిటిల్ బిగ్ సోల్జర్', మధ్యాహ్నం 1 గంటకు దక్షిణ కొరియా వారి 'డాగ్స్' 3 గంటలకు హిందీ సినిమా 'హమ్ జెర్ ఆఫ్' కళాక్షేత్రంలో ప్రదర్శిస్తారన్నారు.

## వ్యాయామం, ఆహార అలవాట్లతోనే వ్యాధుల నియంత్రణ

విశాలాంధ్ర-గుంటూరు : బాల్యం, యవ్వనం నుంచే ఆహార నియమాలు, వ్యాయామం విషయాల్లో తగు జాగ్రత్తలు, క్రమశిక్షణను పాటిస్తూ ఉంటే ఎముకల అరుగుదల, మెత్తబడటం, కీళ్ళ సమస్యలు తదితరాల్ని నియంత్రించవచ్చని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు , సంజీవిని హాస్పిటల్ ఎండీ డాక్టర్ వై.సుబ్రమణ్యం అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆరోగ్య సభ నిర్వహించారు. సభకు సంస్థ సీనియర్ సభ్యులు పి.భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ శరీరానికి దృఢత్వాన్ని, స్థిరరూపాన్ని ఇచ్చే ఎముకల గురించి ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎముకలు శరీరంలోని కండరాలకు నిర్మాణపరమైన సపోర్ట్‌ని అందిస్తాయని అన్నారు. శరీరంలోపలి ముఖ్యమైన అంగాలకు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, సుబ్రమణ్యం, కేవీఆర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

## బ్రాహ్మణ సంఘ కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-మాచర్ల: బ్రాహ్మణులంతా ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలని ఆ సంఘం నాయకులు మరుమాముల శ్రీనివాస శర్మ అన్నారు. ఆదివారం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య మాచర్ల వారి ఆధ్వర్యంలో దండం రాజు వెంకట హనుమంతరావు అధ్యక్షతన జరిగిన కార్తిక బ్రాహ్మణ సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్‌లో 25సెంట్ల స్థలంలో కళ్యాణమండపం నిర్మాణం రూ.కోటి 50 లక్షలతో నిర్మిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి శ్రీ హాసిత, నృత్య ప్రదర్శన, భానుమతి, కీబోర్డ్ పై పాటల ప్రదర్శన పలువురిని ఆకట్టుకొంది. కార్యక్రమంలో ఉత్తమ ఉపధ్యాయులుగా ఎంపికైన కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణ శాస్త్రి, సత్యనారాయణ, నాగరాజు, ఎంబీబీఎస్ సీటు సాధించిన సాయి వర్షిణి, ఎండీ సీట్ సాధించిన సాయి గోపీచంద్, కార్తిక సమారాధనకు ఆర్థిక సహకారం అందించిన శ్రీ బాచినప్ప నరహరి శర్మలను సత్కరించారు. శ్రీ శీతిరాజు రమణారావు, డాక్టర్ డివిఎల్ నరసింహారావు, సాగి వెంకట శివ నాగరాజు, మాదిరాజు బాబు శ్రీనివాసరావు,దుగ్గరాజు గోపాల కృష్ణమూర్తి, సోమరాజు మధు, సాగి వెంకటేశ్వర శాస్త్రి, మద్దాలి రాంబాబు, గుదే చిన అనంతరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పిన్నెల్లి సత్రశాల రాక...

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని సత్రశాల వద్ద వేంచేసిన శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి సన్నిధిలోని శ్రీ కుంటి మల్లారెడ్డి రెడ్ల అన్నదాన సత్రంలో సోమవారం నిర్వహిస్తున్న రెడ్ల వనసామారధన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొంటున్నట్లు సత్రం అధ్యక్షులు పులి ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మందలపు వెంకటరెడ్డి తెలిపారు.

## మెరుగైన నేత్ర సంరక్షణకు ఒప్పందం

విశాలాంధ్ర-గుంటూరు : మెరుగైన నేత్ర సంరక్షణా సేవలు అందించడానికి ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, ఎన్ఐఐఎఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ చేతులు కలిపినట్లు ఎన్ఐఐఎఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ అధ్యక్షులు ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లాలోని ధూళిపాళ్ళల్లో ఉన్న ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గ్రామీణ ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రం 'ఎడ్వర్డ్ అండ్ సూనా బ్రౌన్ ఐ సెంటర్'ను అభివృద్ధి పరచడానికి ఎన్ఐఐఎఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎన్ఐఐఎఫ్ ఐఎఫ్ఎల్) తమ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మద్దతును ఇస్తున్నట్లు చెప్పారు. వారి మద్దతును కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్, ఔట్ పేషంట్ క్లినిక్‌లకు ఆఫ్థాల్మిక్ పరికరాల కొనుగోలుకు ఉపయోగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఎల్‌వీపీఈఐ ధూళిపాళ్ళ గ్రామీణ ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రంలో ప్రతి సంవత్సరం 20 వేలకు పైగా ఔట్ పేషంట్ పరీక్షలు, 2 వేల కంటి శస్త్రచికిత్సలు చేయబడుతున్నాయని, ఇందులో 50 శాతం కంటే ఎక్కువ రోగులు సంరక్షణా సంక్లిష్టతతో సంబంధంలేకుండా ఉచిత చికిత్స పొందుతున్నారని తెలిపారు. అభివృద్ధిచేసిన సౌకర్యాలతో వార్షికంగా 2 వేలకు పైగా అదనపు ఔట్‌పేషంట్లకు సేవలనందించగల సామర్థ్యాన్ని ఈ కేంద్రం పెంచుకోగలుగుతుందని చెప్పారు.

## వైసీపీ పాలనలోనే అభివృద్ధి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గంలో టీడీపీ 40ఏళ్లలో చేయలేని అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం 40నెలల్లో చేసిందని ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 40కిపైగా కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చామని, బైపాస్, మెడికల్ కాలేజ్ నిర్మాణపనులు చేపడుతున్నామని, ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు ఫ్లైవోర్ నిర్మాణాన్ని మంజూరు చేశామని, ఎంతో మందికి జగనన్న కాలనీలో ఇళ్లస్థలాలు ఇచ్చామన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పేకాటక్లబ్‌లు నడిపించటం, గుట్కాలు అమ్మటం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం తప్ప ఏ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. చర్చావేదికలో సీపీఐ నాయకులు తెలనాకుల సత్యనారాయణ, హుస్సేన్‌లు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ చర్చకు మేమూ సిద్ధమే..

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గంలలో జరిగిన అభివృద్ధి పనుల గురించి చర్చింటానికి మేముకూడా సిద్ధంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నందున ఆదివారం ఏర్పాటుచేసిన చర్చావేదికకు తాము హాజరుకాలేకపోయామని తెలిపారు. మరో రెండు తేదీల్లో చర్చ ఏర్పాటు చేస్తామన్నారు. వైసీపీ పాలనలో దోపిడీలు, దౌర్జన్యాలు, కక్షసాధింపులు, మహిళల పట్ల అఘాయిత్యాలే తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బడిగుంచెల వెంకటేశ్వర్లు, సుభాని, పిల్లిచెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవలో న్యాయమూర్తులు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని సింగరుట్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆవరణలో గురజాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్తిక వనసమారాధన ఉత్సవంలో జిల్లా జడ్జి వెంకటేశ్వర్లు, సీనియర్ సివిల్ జడ్జి శేషాద్రి, జూనియర్ సివిల్ జడ్జి మంజులత పాల్గొన్నారు. అర్చకులు దేవాలయ చరిత్ర, విశిష్టతను న్యాయమూర్తులకు వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో న్యాయమూర్తులు మాట్లాడుతు విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిడులను ఎదుర్కొంటుంటామన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో కలిసి గడపడం మానసికంగా ఎంతో ఉత్తేజాన్ని యిస్తుందన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. అనంతరం ఆలయ ఈవో సైదమ్మబాయి ఆలయ మర్యాదలతో న్యాయమూర్తులను సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. మహిళా న్యాయవాదులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంగర హరిసత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు కరణం కాశీ విశ్వనాథం, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఏపీపీ బి.నాగిరెడ్డి, బి.రాధాకృష్ణమూర్తి, షేక్ జానీభాష, చీతిరాల కోటేశ్వరరారావు, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: నియోజవర్గం లోని బొల్లాపల్లి మండలం రాజా నాయక్ తండా గ్రామానికి చెందిన అశ్విని నీట్ ఫలితాలలో 458 మార్కుల సాధించి గుంటూరు మెడికల్ కాలేజీలో సీటు సాధించడం అభినందనీయమని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అశ్వినికి శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల రూపాయలు స్కాలర్షిప్‌ను అందజేశారు. అశ్విని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు, వినుకొండ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పెసల వెంకటనారాయణ, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక, పేదల సమస్యలపై 'కాంతారావు' నిరంతర పోరు

సీహెచ్‌ఎల్ కాంతారావును సన్మానిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, సత్యనారాయణమూర్తి, జంగాల అజయ్‌కుమార్, మారుతివరప్రసాద్ తదితరులు(ఫైల్)

విశాలాంధ్ర-నరసరావుపేట : ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లందులో పాడు గ్రామంలో చెరుకూరి లింగయ్య, పార్వతమ్మ దంపతులకు 1931వ సంవత్సరంలో జన్మించిన కాంతారావు మధిరలో ప్రాథమిక విద్య, హైదరాబాదులో కళాశాల విద్య, మద్రాసులో న్యాయ విద్యను పూర్తి చేశారు. తాను చదువుకుంటున్న రోజుల్లోనే తెలంగాణలో వామపక్షాల ఆధ్వర్యంలో రజాకార్లకు వ్యతిరేకంగా ఉధృతంగా కొనసాగుతున్న తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటున్న నాటితరం నాయకులు రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, నల్లమల, చంద్రా రాజేశ్వరరావు, నల్లమల గిరి ప్రసాద్‌లను దగ్గరగా చూసి, వారి సాహిత్యంతో కాంతారావు భారత కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులయ్యారు. రొంపిచర్ల మండల ముత్తన్నపల్లి గ్రామానికి చెందిన అభయ ప్రదంభతో వివాహం జరగటంతో 1960వ సంవత్సరంలో నరసరావుపేటలో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. అప్పట్లో నరసరావుపేట నియోజకవర్గం నుంచి గెలుపొందిన కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, ఆయన సోదరుడు కాసు వెంగళ రెడ్డి పెత్తనంలో నరసరావుపేట తాలూకా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిందే వేదంగా ఉండేది. ప్రభుత్వాన్ని, నాయకులను సమస్యలపై ప్రశ్నిస్తే అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపే వారు. నరసరావుపేట తాలూకాలోని నాటితరం నాయకులు పోపూరి బ్రహ్మానందం, మందపాటి నాగిరెడ్డి, గంగినేని వెంకటేశ్వర్లు, ఖాసిం ఖాన్, షేక్ బుడే, కరణం రంగారావు, దర్శి లక్ష్మయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, శాస్త్రి, చెంచయ్య, దామచర్ల అప్పయ్య, కొమర వీరస్వామిలతో కలిసి పల్నాడు ప్రాంతంలో ప్రజల సమస్యలపై ఒకపక్క పోరాటాలు చేస్తూ, సీపీఐ బలోపేతానికి కృషి చేశారు. పార్టీ శ్రేణులపై నమోదయ్యే కేసులను స్వయంగా వాదించి, వీలైనంత త్వరగా బెయిల్ తెప్పించటం, పోలీసులతో మాట్లాడి కేసులు లేకుండా రాజీలు చేయటం లాంటి కార్యక్రమాల్లో కాంతారావు విశ్రాంతి లేకుండా పనిచేసేవారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా రైస్ మిల్లు, ఆర్టీసీ, విద్యుత్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనిట్లను ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమానికి కృషి చేశారు. నాగార్జునసాగర్ కెనాల్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా యూనియన్ అధ్యక్షులు అవ్వారి భావన్నారాయణ, తోట పిచ్చయ్యతో కలిసి సుమారు పన్నెండు వందల మంది తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని హైకోర్టులో రిట్ వేసి పర్మినెంట్ చేయించారు. పార్టీ శ్రేణులకు ఉచితంగా న్యాయ సహాయాన్ని అందించేవారు. పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. నరసరావుపేటలో పెద్ద చెరువుగా చెప్పబడే లెనిన్ నగర్ ఏర్పాటు, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీలో ముఖ్య పాత్ర వహించారు. పల్నాడులో బంజరు భూముల పంపిణీ, ఇళ్ల స్థలాలు, నాగార్జునసాగర్ సాగునీరు ఎగువ పొలాలకు పంపిణీ చేసే విధంగా అధికారులపై రైతులతో కలిసి పోరాటాలు చేశారు. ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకునేందుకు గోడలను పగలగొట్టి రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. కోస్టల్ కమిటీలో ప్రధాన భూమిక పోషించారు. పట్టణ పరిధిలోని ఎస్ఆర్‌కె కాలనీ, శివప్రసాద్ రావు కాలనీ, ఎస్టీ, ఎస్సీ, బీసీ కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేశారు. నరసరావుపేట తాలూకాలో విద్యాభివృద్ధికి కొత్త రఘురామయ్య కాలేజీ, చిలకలూరిపేటలో సాధినేని చౌదరయ్య కాలేజీలో ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించారు.

సంతమాగులూరులో హైస్కూల్ ఏర్పాటు చేశారు. 90 ఏళ్ల వయసు పైబడిన పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, నేటితరం నాయకులకు సూచనలు, సలహాలను అందించడమే కాక పార్టీ శ్రేణులకు ఉచితంగా న్యాయ సహాయం అందజేసే వారు. ఇటీవల ఆయన తన మనోభావాలను విశాలాంధ్రతో పంచుకుంటూ నాయకులు ప్రజల్లోంచి రావాలని, ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాల ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరించాలని నేటితరం నాయకులకు సూచించారు.

## కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని శివుని బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎంపీ శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, శాసనసభ్యులు మద్దాలి గిరిధర్, అన్నా రాంబాబు చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అతిథులు మాట్లాడుతూ శాసనమండలి సభ్యుడిగా, వివిధ శాఖల మంత్రిగా, ఎంపీగా, ఆర్థిక మంత్రిగా, ఏపీ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కార్పోరేషన్ చైర్మన్ గుబ్బా చంద్ర శేఖర్, ద్వారకానాథ్, కుప్పం ప్రసాద్, పానుగంటి చైతన్య, కాకుమాను పెద్ద పెరిరెడ్డి, మిట్టపల్లి రమేష్, కపిలవాయి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: సంపాదనలో ఎంతో కొంత పేదలకు ఖర్చు చేసి సేవ చేయాలన్న భావనతో తన తల్లి సన్నేగంటి హనుమాయమ్మ పేరుతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆమె కుమారుడు సన్నేగంటి కోటేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న దేవాలయం చర్చ్ ఆవరణలో ఆదివారం యాచకులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా జీవాలయం చర్చి ఫాదర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఐసి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది చలికాలంలో యాచకులకు రగ్గులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా సైదులు

విశాలాంధ్ర-మాచర్ల: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మాచర్ల నియోజకవర్గం అధ్యక్షునిగా పట్టణానికి చెందిన గుండాల సైదులు నియమితులయ్యారు. ఆదివారం ఆ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఓర్సు బాలవీరస్వామి నుంచి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ముందుగా తనపై నమ్మకంతో తనకు నియోజకవర్గ పదవికి సహకరించిన బీసీ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తానని, నియోజకవర్గంలోని బీసీ వర్గానికి చెందిన కులాల నాయకుల పట్ల ఐక్యంగా సమన్వయంతో వ్యవహరిస్తానన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు, గ్రామాలలో పర్యటించి బీసీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## రెడ్డి కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర-వినుకొండ: పేద రెడ్డి విద్యార్థుల చదువులు ఆగకుండా వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ప్రముఖ పారిశ్రామికవేత్త జక్కిరెడ్డి చిన్న సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం వినుకొండ వెల్లటూర్ రోడ్‌లోని కొండ దగ్గర జరిగిన రెడ్డి కార్తీక వన సమారాధన, స్కాలర్షిప్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జక్కిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ యోగి వేమా రెడ్డి సేవా సమితి వారు వినుకొండలో కార్తీక వన భోజనాలు, స్కాలర్షిప్స్ పంపిణీ, భవన నిర్మాణం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం సంతోష కరం అన్నారు. తమ వంతుగా జక్కిరెడ్డి సుబ్బారెడ్డి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం రెండు లక్షల యాభై వేలు రూపాయలు వినుకొండ నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌కు అందజేస్తామని తెలిపారు. సేవా సమితి అభివృద్ధి కి రెడ్డి ప్రముఖులు అందరూ కృషి చేయాలని అధ్యక్షులు ఆరె శివారెడ్డి సభలో తెలిపారు. ట్రస్ట్ కన్వీనర్ మాలపాటి బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి వన సమారాధన సందర్భంగా 28 మంది రెడ్డి మెరిట్ విద్యార్థులకు రూ.8.50లక్షలు స్కాలర్షిప్స్‌ను పంపిణీ చేశామని తెలిపారు. ఈ సమావేశానికి కార్యదర్శి పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సేవా సమితి గౌరవ అధ్యక్షుడు డా.గోపు చిన్నపరెడ్డి, ట్రెజరర్ యారం రామిరెడ్డి, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు డా.గోపు ఇన్నారెడ్డి, రాష్ట్ర రెడ్ల సమాఖ్య గౌరవ అధ్యక్షుడు పొలిమేర వెంకట రెడ్డి, కామిరెడ్డి నర్సీ రెడ్డి, ఈశ్వర రెడ్డి, వీరారెడ్డి, జక్కిరెడ్డి రామాంజనేయ రెడ్డి, కమలాకర్, పగడాల జయశ్రీ, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ప్రమాణ స్వీకారంలో ఎంపీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని, కేఎస్ఆర్ కళ్యాణమండపంలో జరిగిన పల్నాడు జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా అధ్యక్షునిగా విష్ణువర్ధనా చారి, ఇతర సభ్యులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘానికి సంబంధించి కోటప్పకొండ వద్ద సత్రం నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీని ఘనంగా సన్మానించారు.

## సీపీఐ నాయకులు కాంతారావు మృతికి సంతాపం

విశాలాంధ్ర-దాచేపల్లి: సీపీఐ సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది సిహెచ్ఎల్ కాంతా రావు నరసరావుపేటలో అనారోగ్యంతో ఆదివారం చికిత్స పొందు తూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల దాచేపల్లి సీపీఐ నాయకులు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ కాంతారావు మృతిపార్టీకి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, కొమర వెంకటరావు, సిపిఐ సీనియర్ నాయకులు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి, వేముల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంతారావుకు ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర-నరసరావుపేట: బడుగు బలహీన వర్గాలకు న్యాయవాదిగా న్యాయానందిస్తూ కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డగా పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర శ్రమిస్తూ కడవరకు ఎందరికో మార్గదర్శకునిగా నిజాయితీ నిబద్ధత కలిగిన వాస్తవికతను ప్రజలకు అందిస్తూ ప్రజల హృదయాలలో స్థిరత్వాన్ని పదులపరుచుకున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ హెచ్.ఎల్.కాంతారావు లేరన్న వార్తను జీర్ణించుకోలేమని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, పెద్దకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు

## ఎస్సీ వర్గీకరణ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : ఎస్సీ వర్గీకరణను సాధించేందుకు తెలుగు రాష్ట్రాలలోని మాదిగలంతా ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని కారుమంచి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఆదివారం నిర్వహించారు. అధ్యక్షునిగా అమృతపూడి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పత్తిపాటి జగన్, కోశాధికారిగా మల్లాపరపు ఆశోక్, ప్రచారకర్తగా చక్రవర్తి, ఎంఎస్పీ అధ్యక్షునిగా మల్లాపరపు కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిరుగూరి నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎమ్మార్పీఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఏన్నుకోనున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ మల్లాపరపు రాజశేఖర్, నరసరావుపేట టౌన్ ఇన్‌చార్జ్ గుండాల నగేష్, నాయకులు అద్దంకి బాబు, కనుమూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి

విశాలాంధ్ర-మాచర్ల: ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్‌ను ప్రకటించి వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కె.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బసవలింగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల షెడ్యూల్ ప్రకటించక పోగా కౌన్సెలింగ్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వ సిపార్సు బదిలీలు చేస్తున్నట్లు వార్తలు రావడం సాధారణ ఉపాధ్యాయులలో మంచి ఖాళీలు ఉండవని ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే బదిలీలు షెడ్యూల్ ప్రకటిస్తే అక్రమ బదిలీలకు తెరపడుతుందన్నారు. పదోన్నతులు కోరున్న వారికి వెంటనే పదోన్నతల ఉత్తర్వులు ఇచ్చి నూతన పాఠశాలలో చేరేందుకు అవకాశం వెంటనే కల్పించాలని సూచించారు. సీనియర్ నాయకులు గాదె రామకృష్ణారావు మాట్లా డుతూ అవసరాలకు ఉపయోగపడతాయని దాచుకున్న పీఎఫ్ సొమ్ములు, ఏపీ జీఎల్ఐ సొమ్ములు జాప్యం లేకుండా విడుదల చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ యూ.శివానంద్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వి.వి.రవికుమార్, కె.పిచ్చయ్య, బాలాజీ నాయక్, రాము నాయక్, కొర్లయ్య, వై.నాగరాజు, ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కర్లపాలెం : ఈ నెల 14వ తేదీ నుంచి 52వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని మండల శాఖ గ్రంథాలయ అధికారి రమణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.పాఠకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## ముస్లింల సాధికారతకు కృషి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ముస్లింలకు వైద్య, విద్య, రాజకీయ, ఆర్థిక సాధికారత కోసం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ కృషి చేస్తోందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బషీర్ అహ్మద్ అన్నారు. బాపట్ల జిల్లాలోని నగరం మండలం కట్టవ గ్రామంలో ఆదివారం ఇండియన్ యూనియన్ ముస్లిం లీగల్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బషీర్ అహ్మద్ మాట్లాడుతూ రాజకీయాల్లోనూ ముస్లింలు రావాలని కోరారు. రాష్ట్రంలో 12 శాతం మంది ముస్లింలు ఉన్నా రాజకీయ పదవులు మాత్రం లేవన్నారు. ముస్లింలను రాజకీయంగా అణచివేయాలని కొంత మంది నేతలు కుట్రలు చేస్తున్నారని అయన ఆరోపించారు. ముస్లింలలో చైతన్యం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని రానున్న ఎన్నికల్లో ముస్లిం లీగ్ పార్టీ తరఫున పోటీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింల అభివృద్ధికి ఎలా ముందుకు వెళ్లాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షహనాజ్ సుల్తానా, ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాజా వలి, గుంటూరు జిల్లా అధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, షేక్ ఖాజా వలి, గులాం హుస్సేన్, షేక్ భాష, షేక్ జాని, షేక్ సాదిక్, మస్జీద్ ఇమామ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



విశాలాంధ్ర - భట్టిప్రోలు : పుట్టిన ఊరును మరువ కుండా గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో అసోసియేషన్‌గా ఏర్పడి గ్రామాభివృద్ధితో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ (బిఎఫ్ఎ) ఆధ్వర్యంలో స్థానిక సాయికృష్ణ కళ్యాణ వేదిక ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. లలిత కుమారి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల నిర్వహణతో పేదలకు అండగా నిలవడం ఆదర్శనీయమన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న సంకల్పంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేసి కొండంత అండగా నిలిచారని కొనియాడారు. అసోసియేషన్ సభ్యులు మరింతగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. తెనాలి, మంగళగిరి వైద్యులు వి.వింధ్య, కె.వి. నరేంద్ర, కె.సాయికృష్ణ, ఆకురాతి శ్రీనివాసరావు, కౌతరపు నాగ అంకితలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జొన్నకూటి ధర్మారావు, దొంతు ఆదినారాయణ, గొట్టుముక్కల భాస్కరరావు, ఎంపి వెంకటరావు, భారతుల శ్రీధర్, యాసిన్, బొలిశెట్టి శ్రీనివాసరావు, బూర్లె కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం నగదు డ్రాలో జాగ్రత్తలు పాటించాలి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : ఏటీఎం కేంద్రాల్లో నగదు డ్రా చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటీఎం పిన్‌ను మన వెనకు ఉన్న వ్యక్తులు చూసే అవకాశం ఉందని పిన్ నంబర్ నొక్కే సమయంలో కనపించకుండా చూసుకోవాలన్నారు. షోల్డర్ సర్ఫింగ్ పలిచే మోసాల గురించి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఏటీఎం క్రెడిట్ డెబిట్ కార్డుల వాడకం గణనీయంగా పెరిగిందన్నారు. మోసాలు కూడా పెరిగాయని సైబర్ నేరగాళ్లు అనేక మార్గాల్లో ఏటీఎం కార్డుల వివరాలతో అకౌంట్లలోని నగదును మాయం చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే షోల్డర్ సర్ఫింగ్ వంటి మోసాలు జరుగుతున్నాయని, మనం డబ్బులు విత్ డ్రా చేయడం కోసం వెళ్లినపుడు నేరగాళ్లు మన వెనుక నిలబడి పిన్‌ను పాస్వర్డ్ టైప్ చేస్తున్నప్పుడు పాస్వర్డ్‌ను దొంగలించడానికి ప్రయత్నిస్తారని మెషీన్‌లో ఉండే కీ బోర్డుపై మరొక నకిలీ కీ పాడ్‌ను ఉంచడం ద్వారా పిన్ ఇన్‌పుట్‌ను రికార్డు చేసి అకౌంట్‌లోని నగదును మాయం చేయడానికి ప్రయత్నిస్తారని తెలిపారు. వీటి బారిన పడకుండా ఉండాలంటే పిన్ ఎంటర్ చేసేటప్పుడు చేయి అడ్డం పెట్టుకుని ఎంటర్ చేయాలని, వీలైతే మాన్యువల్ కీ బోర్డుని కాకుండా వర్చువల్ కీ బోర్డునే వాడటం మంచిదని, ప్రతి ఒక్కరు మీ వెనుక ఉండే వ్యక్తిని గమనిస్తూ, షోల్డర్ సర్ఫింగ్ మోసాల పట్ల అవగహన కలిగి జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎవరైనా షోల్డర్ సర్ఫింగ్ మోసాలకు గురి అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చెయ్యాలని లేకుంటే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది

విశాలాంధ్ర-సత్తెనపల్లి: నేటి సమాజంలో ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక గుంటూరు జిల్లా 17వ మహాసభలకు పట్టణ అధ్యక్షుడు న్యాయవాది ఎం.ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ మత్తు పానీయాల వినియోగం గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. రాజకీయ నేతలు నిస్వార్థ సేవ, సమస్యల పట్ల అవగాహన, సేవాతత్పరతను మానుకొని కుల, మత, ప్రాంతాలను రెచ్చగొడుతూ ప్రజలలో విద్వేష భావజాలాన్ని పెంపొందిస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్యం చేయవలసిన బాధ్యత జనవిజ్ఞాన వేదికపై ఉందన్నారు. 1988లో ఫిబ్రవరి 28న ఏర్పడిన జనవిజ్ఞాన వేదికకు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా నేను పని చేయటం ఆ కాలంలో అక్షరాస్యత ఉద్యమం, మద్య వ్యతిరేక ఉద్యమాలలో ప్రధాన భూమిక వహించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో జంపా కృష్ణ కిషోర్, ఈదర గోపీచంద్, ప్రత్యూష సుబ్బారావు, హేతువాది చంద్రశేఖర్, సుగాలి గోపాల నాయక్, సమత, కృష్ణయ్య, ఊడుముల విద్యాసాగర్ రెడ్డి, బొక్క సంగీతరావు, కంబాల శ్రీనివాసరావు ,కోలా నవజ్యోతి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు వైసీపీకి జన ఆదరణ

విశాలాంధ్ర-దుర్గి: సంక్షేమ పథకాలు అమల్లో ఎక్కడా అవినీతి లేకుండా పేద ప్రజల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయటంతో ప్రభుత్వం పట్ల ప్రతి ఇంటిలో మంచి ఆదరణ కనిపిస్తుందని మాచర్ల శాసనసభ్యుడు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయకులతో కలిసి నేరుగా ప్రతి ఇంటికి వెళ్ళి వారికి అందించిన సంక్షేమ పథకాలు, వాటి ఫలాలను వివరిస్తూ, సమస్యలను కూడా ఎమ్మెల్యే తెలుసుకుని వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. ముందుగా ఎంపీపీ ఏచూరి సునీతాసాయిశంకర్, సర్పంచ్ తోటకూర వెంకటనరసమ్మనాగేశ్వరావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకట్రామయ్య, ఉప సర్పంచ్ గొంది నాసరయ్యల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పిన్నెల్లికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమములో జడ్పీటీసీ ఎస్.యల్లమంద, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం పెద్దబాయి, కేశంశెట్టి అంజయ్య, జాస్తి రామూర్తి, కొల్లి హనుమయ్య, కట్టెబోయిన రవి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా గ్రంథాలయల సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులోని మాటూరు రామారావు శాకా గ్రంథాలయాన్ని ఆయన ఆదివారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతున్న 55వ జాతీయ గ్రంధాయల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. వారం రోజుల పాటు జరగనున్న వారోత్సవాలలో సాహితీ ప్రియులు, పాఠకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసరెడ్డి, గ్రంథాలయ అధికారి కె. సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీకమాస వనభోజనాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: సామూహిక వనభోజనాల ద్వారా మనుషులు మధ్య పెరిగిపోతున్న అంతరాలు తగ్గి సాంఘిక ఐక్యత పెంపుతుందని ఆర్యవైశ్య సంఘ నాయకులు రెడ్డి వెంకట కృష్ణ అన్నారు. మండలంలోని బోందిలపాలెం గ్రామంలో వేంచేసియున్న అడవి పేరంటాళ్ళమ్మ దేవస్థానం వద్ద కార్తీక మాసాన్ని పురస్కరించుకుని చిన్నలు, పెద్దలు తేడా లేకుండా అందరూ కలిసి ఆటపాటలతో సంతోషంగా ఆర్యవైశ్యుల కార్తీకమాస వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అడివి పేరంటాళ్ళమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. శావల్యాపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## సత్రశాలలో వ్రతాలు



విశాలాంధ్ర-రెంటచింతల: కార్తిక మాసం సందర్భంగా పల్నాట పురాతన పుణ్యక్షేత్రమైన పత్రశాలలో ఆదివారం రెంటచింతల రామాలయ కమిటీ సామూహిక సత్యనారాయణ పత్రాలు జరిగాయి. దేవాదాయశాఖ ఉమ్మడి గుంటూరు జిల్లా డీసీ చంద్రశేఖరరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు. 17 రోజులుగా ఆలయంలో భక్తులకు దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం చేపట్టినందుకు నిర్వాహకులను అభినందించారు. ఈఓ రామిరెడ్డి, అన్నదాన కమిటీ నేతలు పిచ్చయ్య, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు ఉన్నారు. భక్తుల రాకతో సత్రశాల కోలాహలంగా మారింది.

## జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లు

విశాలాంధ్ర - కర్లపాలెం : జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లు అని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్య దర్శి గుంటుపల్లి తులసీ కుమారి తెలిపారు. కర్లపాలెం మండలంలో జగనన్న కాలనీలను ఆదివారం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఎటువంటి మౌళిక వసతులు కల్పించకుండా ఇళ్లు కట్టుకోమని లేకుంటే తిరిగి ఇచ్చేయాలని ఒత్తిడి తీసుకు రావటం విచారకరమన్నారు. మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలకు చాలా దూరంలో పొలాలను ప్లాట్లుగా వేసి వసతులు కల్పించకుండా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుదన్నారు. జగనన్న కాలనీల్లో వెంటనే మౌళిక వసుతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి నామన శివన్నారాయణ, కర్లపాలెం మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, మండల సెక్రెటరీ షేక్ సత్తార్, జిడుగు మాధురి, కారుమూరి అంజనేష్,అరమళ్ల సుజిత్, గొగణ ఆదిశేషు, ఇమ్మడిశెట్టి మురళీ, బడే అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా కార్తీక వనసమారాధనలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : కార్తీక మాసం పురస్కరించుకుని ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో కార్తీక వనసమారాధనలు కోలాహలంగా జరిగాయి. మండలంలోని ఐలవరం గ్రామంలో కొలువైయున్న శ్రీ పైడమ్మతల్లి దేవస్థానంలో అమ్మవారికి జొన్నాదుల వెంకటేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి చీరసారెలను సమర్పించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపారాధనలను వెలిగించి అమ్మవారిని దర్శించుకున్నారు. కూరపాటి రఘురామయ్య, దీసాల శివప్రసాద్, పైడమ్మ భక్త బృందం పర్యవేక్షణలో గ్రామస్తుల సహాయ సహకారాలతో నిర్వహించిన సమారాధనలో 3 వేల మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. స్థానిక బాలా త్రిపుర సుందరీ సమేత హేమ విరలేశ్వరస్వామి దేవస్థానం, అద్దేపల్లి మల్లేశ్వరస్వామి దేవస్థానం, అద్దేపల్లి అడెమ్మ తల్లి దేవస్థానాలలో కార్తీక వన సమారాదనలను నిర్వహించారు. స్థానిక కంచి కామాక్షి సమేత బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ వ్రతం నిర్వహించి కార్తీక వన సమారాధన నిర్వహించారు. జిల్లా, మండల స్థాయి విశ్వబ్రాహ్మణ నాయకులు, సంఘీయులు పాల్గొన్నారు.

## బాదుడే బాదుడు కార్యక్రమంలో జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా వినుకొండ పట్టణంలోని రెండవ వార్డ్ సీతయ్యనగర్ వద్ద నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు